



ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 22 సెప్టెంబర్ 2025


## గోపులారం గుట్ట రహస్యాలు

# బయటపెట్టాలి!

ప్రజల రోడ్డు అవసరాలు తీర్చేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

అక్రమ మైనింగ్, అనుమతుల్లేని నిర్మాణాలు

కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి



మిగతా 2 లో..

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి (300 సర్వే నెంబర్) తెర్ పోల్ (34 సర్వే నెంబర్)



## సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణానికి

# రూ.75లక్షలు మంజూరు చేయించిన టీజీఐఐసీ చైర్మన్

## పిసిసి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి లోని మహిళా జూనియర్ కళాశాలను సందర్శించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కళాశాల పరిసరాలను పరిశీలించారు. కళాశాలలోని వసతులను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకుని కాలేజీకి సంబంధించిన అభివృద్ధి పనులకు తక్షణమే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని జగ్గారెడ్డి సూచించారు. టీజీఐఐసీ నుంచి 75 లక్షల నిధులు మంజూరు చేయించామని వెల్లడి. 2 వేల మంది అమ్మాయిలు చదువుకునేలా అన్ని హంగులతో కళాశాల భవనం, హాస్టల్ భవనం నిర్మిస్తామని హామీ. అక్టోబర్ 10లోగా ఎస్టిమేషన్లు, డిజైన్లు సిద్ధం చేయాలని జగ్గారెడ్డి సూచించారు. కళాశాలలో విద్యార్థినిలతో జగ్గారెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలు తెలపాలని కోరారు. విద్యార్థులు మాట్లాడుతూ మీ మానవత్వం చూసి అభిమానులమయ్యామని విద్యార్థులు చెప్పిన సమాధానంతో సంతోషించిన జగ్గారెడ్డి...... తక్షణమే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సూచించిన జగ్గారెడ్డి.... టి జి ఐ ఐ సి నుంచి నిధులు మంజూరు చేయించామని వెల్లడి... 2000 మంది అమ్మాయిలు చదువుకునేలా అన్ని హంగులతో కళాశాల భవనం, హాస్టల్ భవనం నిర్మిస్తామని హామీ.... అక్టోబర్ 10లోగా

మిగతా 2 లో..

## సర్కారు వైద్యంపై ప్రజల్లో

# విశ్వాసం కల్పించాలి

ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుంది. కలెక్టర్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండల పరిధిలో డి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రక్త పరీక్షల గది, ఎక్స్ రే, ల్యాబ్ గదులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏ రుగ్మతతో వచ్చారని వాకబు చేశారు. ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల వివరాలను చూశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల నమోదు,సాధారణ ప్రసవాలు, సిజరిన్ లు ఎన్ని జరిగాయని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి సౌకర్యాలతో పాటు, వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు.

మిగతా 2 లో..

## ఆంక్షలు పెట్టి రావద్దు అంటే

# వంద సార్లు వస్తాను

- -చంద్రుడిలాంటి కెసిఆర్ కు మచ్చ తీసుకువచ్చారు
- -ఆ విషయం బయట పెట్టినందుకు కుటుంబం నుండి నన్ను దూరం చేశారు
- -తల్లికి పిల్లను పాపిన వారి భరతం పడతా
- -చింతమడకలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



2 లో..

# గోపులారం గుట్ట రహస్యాలు  బయటపెట్టాలి!



(మొదటి పేజీ తరువాయి..)

గుట్ట పరిధిలో గత 50 ఏళ్లుగా  మైనింగ్ వ్యాపారం కొనసాగింది. అధికారిక నిబంధనల ప్రకారం పనిచేయకుండానే లోయలు, గుంతలు తవ్వి అక్రమ బ్లాస్టింగ్ జరగడంతో గోపులారం గ్రామ ప్రజలు గతంలో తీవ్రంగా నష్టపోయారు. అనేక కుటుంబాలు టి బి వంటి వ్యాధులతో రోగాల బారిన పడి చనిపోయారు

నిబంధనల ఉల్లంఘన  గుట్టపై షెడ్లు, రన్‌వేలు

రెండు సంవత్సరాల క్రితం మైనింగ్ పనులు ఆపేశారు మల్లేపల్లి శివారు 300 సర్వే నెంబర్ పట్టా భూమిలో ప్రైవేట్ వ్యక్తులు 23 ఎకరాల్లో చెట్లను తొలగించి, గుట్టను సమం చేసి పెద్ద షెడ్లు, డ్రోన్ల  టెస్టింగ్ సెంటర్, పారాషూట్లు హెలికప్టర్లు  కోసం రన్‌వే నిర్మించారు.అయితే, వ్యవసాయ భూమిని వ్యవసాయేతరంగా మార్చుకోకుండా, డిటిసిపి/హెచ్ఎండిఏ అనుమతులు తీసుకోకుండా ఈ నిర్మాణాలు జరిగాయి. ఇది నిబంధనలకు విరుద్ధం.చెరువుల కాలుష్యం గ్రామాల జీవనాధారంపై ప్రభావం మల్లేపల్లి చెరువు పక్కనే ఏర్పడిన మద్యం, టైర్ల పరిశ్రమల నుండి వచ్చే కాలుష్యజలాలు చెరువులో కలుస్తున్నాయి. గోపులారం గ్రామం దాని ప్రభావంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోంది. మూడు సంవత్సరాల క్రితం చెరువు కట్ట తెగిపోవడంతో ఐదు గ్రామాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

రోడ్డు పనులు నిలిపివేత

జగ్గారెడ్డి సహకారంతో రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూరయ్యాయి. , కాంట్రాక్టర్ మట్టి తరలిస్తుండగా, ప్రైవేటు వ్యక్తులు  అధికారులకు ఫిర్యాదు చేసి పనులు ఆపేశారు.

ప్రజల డిమాండ్

గుట్ట రహస్యాలు వెలుగులోకి తేవాలి.

పట్టా  ప్రభుత్వ భూమి మార్పులు ఎలా జరిగాయో రికార్డులు తనిఖీ చేయాలి.మైనింగ్ అనుమతులు ఎవరికి ఇచ్చారు, ఎంత వరకు మినరల్స్ తవ్వారు అన్నది బహిర్గతం చేయాలి.అక్రమ షెడ్లు, రన్‌వే నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలి.

ప్రజల కోసం జరుగుతున్న రోడ్డు పనులు నిరంతరంగా కొనసాగి త్వరగా పూర్తి చేయాలి.

అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి!

ప్రజల అవసరాలను తీర్చడం, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమ వ్యాపారాలను అరికట్టడం అధికారుల బాధ్యత. గోపులారం గుట్ట రహస్యాలు బయటపెట్టి, అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆంక్షలు పెట్టి రావద్దు అంటే  వంద సార్లు వస్తాను





**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఆంక్షలు పెట్టి రావద్దు అంటే 100 సార్లు వస్తా అని, తల్లికి పిల్లను పాపిన వారి భరతం పడతా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు తన స్వగ్రామం చింతమడకకు ఆమె చేరుకుంది ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు డప్పు చాప్పులతో స్వాగతం పలకగా ఆమె శివాలయంలో ప్రత్యేక పూజలను చేసి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఇంట్లో బతుకమ్మను పేర్చి రామాలయం ముందు ఉన్న గ్రౌండ్లో బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 2005 కు ముందు తాను ఎన్నోసార్లు గ్రామానికి వచ్చి వెళ్లే దానిని ఆ తరువాత ఉద్యమంలో బిజీగా మారి ఇక్కడికి రాలేకపోయానని ఆనాటి నుండి ఈనాటి దాకా సిద్దిపేటకు రావాలన్న చింతమడకకు రావాలన్న ఎన్నో ఆంక్షలు ఉన్నాయని అన్నారు. ఇదే చింతమడక గడ్డలో పుట్టిన కేసీఆర్ ఇక్కడి ప్రజల అండదండలతో ఇక్కడి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యంతో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్రాన్ని సాధించి ప్రజలకు సుపరిపాలనను అందిస్తే ఆయన చాటున అక్రమాలకు పాల్పడ్డారని చంద్రుడు లాంటి తన తండ్రికి మచ్చ తీసుకువచ్చారని ఆ విషయాన్ని తాను బయటపెట్టినందుకు కుటుంబంలో గొడవలు పెట్టి తల్లిని పిల్లను బాపారని, కచ్చితంగా వారి భరతం పడతానని అన్నారు. తాను సిద్దిపేటకు చింతమడకకు రాకుండా ఎన్నో ఆంక్షలు పెడుతున్నారని ఆంక్షలు పెడితే ఒక్కసారి కాదు వందసార్లు వచ్చి తన సత్తా చూపిస్తానని అన్నారు. తనకు చింతమడక జన్మ భూమి అని, రానున్న రోజులు కర్మ భూమి కావచ్చని అన్నారు. దుఃఖం లో ఉన్న తనకు చింత మాదక ప్రజలు ప్రేమ ను పంచారనీ, భవిష్యత్తులో అండగా నిలవాలని చెబుతూ కంటతడి పెట్టారు



## సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణానికి

# రూ.75లక్షలు మంజూరు చేయించిన టీజీఐఐసీ చైర్మన్

(మొదటి పేజీ తరువాయి..)

ఎస్టిమేషన్లు, డిజైన్లు, సిద్ధం చేయాలని సూచించిన జగ్గారెడ్డి.. తక్షణమే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సూచించిన జగ్గారెడ్డి  టీజీఐఐసీ నుంచి నిధులు మంజూరు చేయించామని వెల్లడి2 వేల మంది అమ్మాయిలు చదువుకునేలా అన్ని హంగులతో కళాశాల భవనం, హాస్టల్ భవనం నిర్మిస్తామని హామీ అక్టోబర్ 10లోగా ఎస్టిమేషన్లు, డిజైన్లు సిద్ధం చేయాలని సూచించిన జగ్గారెడ్డిసీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి లతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ నా కూతురు ఎంతో మీరూ నాకు అంతేనని స్పష్టం చేసిన జగ్గారెడ్డి మీ మానవత్వం చూసి అభిమానులమయ్యామని విద్యార్థిని చెప్పిన సమాధానంతో జగ్గారెడ్డి విద్యార్థుల సౌకర్యాల  కోసం తాను అనునిత్యం కష్టపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ కూన సంతోష్ బొంగుల రవి  కిరణ్ గౌడ్ మహేష్ మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలి



(మొదటి పేజీ తరువాయి..)

ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు.




# ఊరంతా బతుకమ్మ పండగ..



**దుబ్బాక మేజర్ న్యూస్:**
తెలంగాణ పుడమి ఒడిలో పురుడు పోసుకున్న పూలను పూజించే పండగే బతుకమ్మ పండగ. ఈ పండగ ఆడబిడ్డల ఆత్మ గౌరవం ఆత్మీయ సమ్మేళనానికి ప్రతీక ప్రకృతి తో మమేకమై జరుపుకునే బతుకమ్మ పండగను చిన్న పెద్ద తేడా లేకుండా ఆడుతూ పదుతూ ఘనంగా జరుపుకొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ పట్టణం ప్రతీ గ్రామం ఈ సమయంలో కొలహాలంగా కనిపిస్తుంది. 21వ తేదీ నుండి బతుకమ్మ సంబురాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ పండగ విశిష్టతను గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.బతుకమ్మ పండుగను ఆశ్వయుజ మాస శుద్ద అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ కాలంలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మ ను తయారు చేస్తారు. ముఖ్యంగా గునుగు చామంతి తంగేడు ఎర్ర గన్నేరు బంతి పూలతో బతుకమ్మ తయారు చేయడంలో వాడుతారు. బతుకమ్మ తయారు చేయడానికి గుమ్మడి ఆకులను పళ్లెంలో వేసి వాటిపై అందంగా పూలను పేరుస్తారు. చివరగా మధ్యలో పసుపుతో తయారు చేసిన గౌరమ్మను దేవతగా భావిస్తారు. తెలంగాణ లో ఆడ పడుచులు సుఖ సంతోషాలతో ఘనంగా జరుపుకునే పండగ బతుకమ్మ పండగ.

# బాధితుడికి ఎల్ఓసీ చెక్కును అందజేసినదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచారి



**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక పట్టణానికి చెందిన పడమటింటి ఆంజనేయులు అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.ఆయనకు మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షల రూపాయల ఎల్ఓసీ చెక్కును మంజూరు చేయించిన దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు 5లక్షల ఎల్ ఓ సి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా తమకు ఆపదలో అండగా నిలిచిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలి పుల బతుకమ్మ వేడుకలు

**మార్కుక్ మేజర్ న్యూస్ :**
ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు ఆదివారం మర్కుక్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా ఆడపడుచులు, మహిళలు, యువతులు రంగురంగుల దుస్తులను దరించి చిన్న పెద్ద బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గ్రామాల్లో అందంగా బతుకమ్మను పేర్చి సాయంత్రం వేళ సంబురంగా బతుకమ్మ ఆడిపాడారు. యువతులు, మహిళలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. చెరువులు, కుంటల వద్ద బతుకమ్మ ప్రదేశాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.



# అన్నదాన కార్యక్రమం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



పెద్దల అమావాస్య ( మహాలయ ) సందర్భంగా సంగారెడ్డి శ్రీ వాసవి అమావాస్య అన్నదాన సమితి ఆధ్వర్యంలో మోర్ సూపర్ మార్కెట్ వద్ద గల లేబర్ అడ్డా వద్ద 350 మందికి వేడివేడి అన్నం, పప్పు కూర సాంబార్ పెరుగు చట్నీ కూడిన సంపూర్ణ అన్నదానం చేయడం జరిగింది శ్రీ తాటికొండ జగదీశ్వర్ ఇతర దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమంలో కొంపల్లి విద్యాసాగర్, పుల్లూరి ప్రకాష్, ఇరుకుల్ల ప్రదీప్ కుమార్, నామా భాస్కర్, రాచర్ల ప్రసాద్, కొత్త రవీందర్, చిలమకూరి నరేంద్ర, బుస నాగరాజు, నామ శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా రవి కాంత్



**సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్:**
కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పోతుగంటి రవికాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .సిద్దిపేట ప్రతిమ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వ్యవస్థాపక అధ్యక్షులు కంతుల రాములు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పోతుగంటి రవికాంత్ ప్రధాన కార్యదర్శిగా వాసూరి శ్రీకాంత్, కోశాధికారిగా బండారి మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఏలేటి రమేష్, బట్టు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా కంతుల లక్ష్మణ్ కోల్పుల రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవికాంత్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఎన్నుకున్న సంఘం సభ్యులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు .సంఘానికి ఎల్లవేళల అందుబాటులో ఉండి పేద విద్యార్థులకు సహాయం చేస్తామని కురుమ ఉద్యోగుల సంఘం సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమములో శ్రీశైలం ,దేవరాజు, అంజయ్య సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

**మద్దూర్/మేజర్ న్యూస్...**



పరిమితికి నుంచి ఎక్కువ మాత్రలు వేసుకోవడంతో కోమాలోకి వెళ్లిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి (75) అనే వృద్ధురాలు గత కొంతకాలంగా అస్తమ మధుమేహం తదితర వ్యాధులతో బాధపడుతుంది. వ్యాధుల నుంచి ఉపశమనం కోసం ప్రతిరోజు మాత్రలు వేసుకునేది. ఈనెల 16న పరిమితికి మించి ఎక్కువ మాత్రలు వేసుకోవడంతో స్పృహ కోల్పోయింది. అపస్మారక స్థితిలో ఉన్న లక్ష్మీ నీ కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సర్కారు దావకానకు తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు తనను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ లక్ష్మి మృతి చెందింది. మృతురాలికి భర్త వెంకటయ్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతురాలి చిన్న కుమారుడు రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన వివేకానంద విద్యార్థిని



**రామయంపేట మేజర్ న్యూస్**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా బ్యాడ్మింటన్ పోటీలలో స్థానిక వివేకానంద విద్యాలయంకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పి.వర్షిని అండర్-17 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, విజేతగా నిలిచింది. ఇందుకుగానూ త్వరలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొననున్నది. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని వర్షిని ని, సహకరించిన పీఈటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రామ్ కుమార్ అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే

**తూప్రాన్: మేజర్ న్యూస్**



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి గారు.. శనివారం తూప్రాన్ కు చెందిన కాయతి లక్ష్మణ్ కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లక్ష 75 వేల రూపాయల చెక్కును గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, బొల్లునాగులు ముదిరాజ్, చెంచలపు యాదగిరి ముదిరాజ్, ఎండి ఆసిఫ్, జింక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# మదన్ రెడ్డి, సుహాసిని రెడ్డి చొరవతోనే హైమాస్ట్ లైట్ల వెలుగులు

## ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**
కౌడిపల్లి మండల కేంద్రంలో జాతీయ ప్రధాన రహదారి 765 %ు% పై గత కొన్ని నెలలుగా ఐమాస్టు లైట్లు వెలగకపోవడంతో గ్రామం పూర్తిగా అందాకారంగా మారి చీకట్లో గ్రామస్తులు దుకాణదారులు వాహనదారులు ప్రయాణికులకు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొవడం జరుగుతుంది. ఈ విషయమై మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా హైవే కాంట్రాక్టర్ తో ఇరువురు చర్చించి తిరిగి నూతన హైమాస్ట్ లైట్లు బిగించడం జరిగింది. దీంతో చీకట్ల నుండి ఒక్కసారి వెలుగులతో కౌడిపల్లి వెలిగిపోయిందనీ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు నాయకులు కౌడిపల్లి గ్రామస్తులు దుకాణా దారులు, ప్రయాణికులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కౌద శ్రీనివాస్ గుప్తా, సంతోష్ కుమార్ , నాయకులు మాటూరి శాఖయ్య, తిరుమలేష్, సత్య నారాయణ గౌడ్, తదితరులు ఉన్నారు?ల

## ఘనంగా పెతర అమావాస్య

# ఎంగిలి పువ్వుల బతుకమ్మ

**కొల్చారం మేజర్ న్యూస్**

కొల్చారం మండల వ్యాప్తంగా పెద్దర అమావాస్య ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ. ఈ ఏడాది సెప్టెంబర్ 21 అమావాస్య ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం అవుతుంది. 9 రోజుల పాటు గౌరీదేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. ఈ నేపథ్యంలో తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా అమ్మవారిని పూజిస్తారు. ఈ క్రమంలో ఎంగిలి పూల బతుకమ్మ విశిష్టత వివిధ రకాల నైవేద్యాలు సమర్పిస్తారు అమావాస్య రోజు నుంచి తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. ఇదే సందర్భంగా గౌరీ దేవిని రోజుకో రూపంలో 9 రోజుల పాటు 9 రూపాల్లో పూజిస్తారు. బతుకమ్మ పండుగ లో భాగంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా అమ్మవారిని ఆరాధిస్తారు. ఈక్రమంలో తెలంగాణలోని ప్రతి విద్యార్థికి బతుకమ్మ దసరా సెలవులు ఇవ్వడంతో గ్రామాల్లో బతుకమ్మ సందడి మొదలైనట్టే ఈ బతుకమ్మ వేడుకల్లో చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ గౌరమ్మను అందమైన వివిధ పూలతో అలంకరించి సంతోషాలను వ్యక్తం చేస్తారు.





# జన నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

## తెలంగాణ ఉద్యమ వీరుడికి నివాళులు... అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...




**పటాన్ చేరు మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఉద్యమ యోధుడిని స్మరించుకుంటూ నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్ చేరు పట్టణంలోని బాపూజీ కౌన్సిల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణకు ప్రాణం పెట్టిన మహానేతకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉద్యమకారుడు స్ఫూర్తి నేటికి నిలిచి ఉంది అంటూ ఆయన కొనియాడారు. కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి, విద్యార్థులు యువతకు ఆయన జీవితం ఆదర్శంగా చెప్పడం, మరియు రైతుల సమస్యలపై ఆయన పోరాటం చాలా సంతోషమని ఆయన అన్నారు. కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి విజయ్ కుమార్ అశోక్ వెంకటేష్ శంకర్ రఘురాములు వెంకట్ మధు కృష్ణ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాష్టమి - మహర్నవమి -

# విజయ దశమి (దసరా)



ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులనూ 'దసరా' లేక 'దేవీ నవరాత్రులు' అంటారు. ఈ తొమ్మిది రోజుల్లో చివరి మూడురోజులు దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి. విద్యార్థులు పుస్తకపూజ, శ్రామికులు పనిముట్లపూజ, క్షత్రియులు ఆయుధపూజ చేసి, అమ్మవారి కృపకు పాత్రులు అవుతారు. దేవి మహిషాసురమర్ధనిగా రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించిన స్ఫూర్తితో, పూర్వం రాజులు ఈశుభ ముహూర్తాన్నే దండయాత్రలకు ఎంచుకొనే వారని పురాణాల్లో చెప్పబడింది. కొన్ని ప్రాంతాలలో దసరాకు ఒక వేడుకగా బొమ్మల కొలువు పెట్టే ఆచారం ఉంది.

### దుర్గాష్టమి:

దుర్గాదేవి "లోహుడు" అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని, అందువల్ల లోహపరికరాలని పూజించే ఆనవాయతి వచ్చింది అని చెప్తారు. ఇక దుర్గ అంటే? దుర్గమైనది దుర్గ. దుర్గతులను తొలగించేది దుర్గ. ఈమె దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. "దుర్గలోని 'దుర్' అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది", అని దైవజ్ఞులు వివరణ చెప్తూ ఉంటారు. ఈమె ఆరాధనవల్ల దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రక్కసుల బాధలు దరిచేరవు, చేరలేవు. అందువల్లనే మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను, తదుపరి మూడురోజులు లక్ష్మిరూపాన్ని ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడురోజులు సరస్వతిరూపాన్ని ఆరాధించి జ్ఞానాన్ని, ఆక్రమంలో ఈ నవరాత్రులలో ఆతల్లిని ఆరాధించి తగు ఫలితాలు పొందవచ్చునని పెద్దలు చెప్తుంటారు. ఈరోజు దుర్గసహస్రనామ పారాయణము, 'దుం' అను బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. "ఈదుర్గాష్టమి మంగళవారంతో కలిసిన మరింత శ్రేష్టము", అని అంటారు.



### మహర్నవమి:

మానవకోటిని పునీతులను చేయుటకు భగీరదుడు గంగను భువినుండి దివికి తెచ్చినది ఈనాడే. ఇక ఈనవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనదిగా ఈనవమి తిథిని గూర్చి చెప్పుటలో ఆంతర్యం ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ధి కలుగును. కావున 'సిద్ధదా' అని నవమికి పేరు. దేవి ఉపాసకులు అంతవరకు వారు చేసిన జపసంఖ్య ఆధారంగా హెూమాలుచేస్తూ ఉంటారు. అలా వ్రతసమాప్తి గావించిన వారికి సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగును. ఇక క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులు, ఇతర కులవృత్తులవారు అందరూ ఆయుధపూజ నిర్వహిస్తారు.


### విజయదశమి:

దేవదానవులు పాలసముద్రమును మథించినప్పుడు అమృతం జనించిన శుభముహూర్తదినం ఈ విజయ దశమి రోజే అని తెలియజేయబడింది. 'శ్రవణా' నక్షత్రంతో కలసిన ఆశ్వీయుజ దశమికి 'విజయా' అనే సంకేతమున్నది. అందుకనే దీనికి 'విజయదశమి' అనుపేరు వచ్చినది. ఏపనైనా తిథి, వారము, తారాబలము, గ్రహబలము, ముహూర్తము మున్నగునవి విచారించకుండా, విజయదశమినాడు చేపట్టినచో ఆ కార్యమున విజయము తథ్యము. 'చతుర్వర్గ చింతామణి' అనే ఉద్గ్రంథము ఆశ్వీయుజ శుక్ల దశమినాటి నక్షత్రో దయ వేళనే 'విజయం' అని తెలిపియున్నది. ఈ పవిత్ర సమయము సకల వాంచితార్ధ సాధకమైనదని గురువాక్యము.'శమీపూజ' చేసుకునే ఈరోజు మరింత ముఖ్యమైనది. శమీవృక్షమంటే 'జమ్మిచెట్టు'. అజ్ఞాత వాసమందున్న పాండవులు వారివారి ఆయుధములను, వస్త్రములను శమీవృక్షముపై దాచి వుంచారు. అజ్ఞాతవాసము పూర్తి అవగానే ఆ వృక్ష రూపమును పూజించి ప్రార్ధించి, తిరిగి ఆయుధాలను వస్త్రములను పొంది, శమీవృక్ష రుపమున ఉన్న 'అపరాజితా' దేవి ఆశీస్సులు పొంది, కౌరవులపై విజయము సాధించినారు.శ్రీరాముడు ఈ విజయదశమి రోజున ఈ 'అపరాజితా' దేవిని పూజించి, రావణుని సహరించి, విజయము పొందినాడు.తెలంగాణా ప్రాంతమందు శమీపూజ 'పాలపిట్ట'ను చూచే ఆచారం కూడా ఉన్నది.ఇలా అందరూ నవరాత్రులు జరుపుకుని, విజయదశమిరోజు సాయంత్రం నక్షత్ర దర్శన విజయ సమయాన శమీవృక్షం (జమ్మిచెట్టు) వద్దగల అపరాజితాదేవిని పూజించి, ఈ క్రింద ఇచ్చిన శ్లోకం స్మరిస్తూ చెట్టుకు ప్రదక్షణలుచేస్తారు.

శ్లో" శమీ శమయతే పాపం శమీశత్రు నివారిణీ
అర్జునస్య ధనుర్థారీ రామస్య ప్రియదర్శినీ

పైశ్లోకము వ్రాసుకున్న చీటీలు అందరూ ఆ చెట్టు కొమ్మలకు తగిలిస్తారు. ఇలా చేయుటవల్ల అమ్మవారి కృపతో పాటు, శనిదోష నివారణ కూడా జరుగుతుందని ప్రతీతి.





## కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ

# పండుగ సంబరాలు



**పటాన్ చెరు మేజర్ న్యూస్..**

.తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో ఘనంగా జరుపుకుంటామని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇది మహిళల పండుగగా, ఆడబిడ్డల అల్లరి, పాటలు, నృత్యాలతో నిండిన సాంప్రదాయ ఉత్సవంగా ఉంటుంది. బతుకమ్మ అంటే పూలతో చేసిన అద్భుత అలంకరణ. వివిధ రకాల పూలను (గున్నే పువ్వు, తంగేడు, బంతి, మర్రి చెట్టు ఆకులు మొదలైనవి) వరుసలుగా పేర్చి శంకువులా తయారు చేస్తారు. బతుకమ్మను ఇంటి ఆవరణలో లేదా ఊరంతా మహిళలు వలయంగా కూర్చొని పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆడుకుంటారు. ప్రతి రోజు ప్రత్యేకతతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవం తొమ్మిది రోజుల పాటు జరుగుతుంది. చివరి రోజు సద్దుల బతుకమ్మగా జరుపుకుంటారు. ఆ రోజు బతుకమ్మను పల్లె చెరువులు, వాగులు లేదా నదుల్లో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ పండుగలో పూలతోపాటు ప్రకృతికి, తల్లి భూమికి గౌరవం చూపిస్తారు. స్త్రీ శక్తిని, ఆడబిడ్డల ఆనందాన్ని, కుటుంబ క్షేమాన్ని ఈ పండుగ ప్రతిబింబిస్తుంది. మహిళలు కట్టుబట్టలు, పట్టు చీరలు ధరించి సంప్రదాయ వంటకాలు (సద్దులు, పులిహోర, పెరుగు అన్నం మొదలైనవి) తయారు చేస్తారు. బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు, మహిళల ఐక్యతకు, ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీక. పాటలు, నృత్యాలతో గ్రామీణ వాతావరణంలో ఉల్లాసంగా జరిగే ఈ వేడుక తెలంగాణ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. అని ప్రధానోపాధ్యాయులు రాజేష్ అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎంగిలి పూవు బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్.ఐ.జీ కాలనీ సొసైటీ ఆఫీసు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు పాల్గొన్నారు. మొదటి రోజు ఎంగిలి పూవు బతుకమ్మ సందర్భంగా కాలనీ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కార్పొరేటర్ గారు ఈ వేడుకల్లో భాగమయ్యారు.

తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో ఎంగిలి పూవు బతుకమ్మకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. తెలంగాణలో మహిళలందరూ పూలతో మాత్రమే జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేసి, రాష్ట్ర గౌరవంగా నిలిపిన ఘనత గతంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ప్రభుత్వానికి దక్కింది అని వారు గుర్తు చేశారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈరోజు భారతి నగర్ డివిజన్‌లో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి.

## లంబాడి రిజర్వేషన్ పరిరక్షణకై భవాని దీక్ష దారుల శాంతియుత ర్యాలీ

**సూర్య సంగారెడ్డి మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో ఆదివారం లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ కొరకై భవాని మాల దీక్ష దారులు ఓల్డ్ బస్టాండ్ భవాని మందిరం నుండి చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున భవాని దీక్షదారులు లంబాడ నాయకులు పాల్గొన్నారు.

## మన లివర్ నాశనం అవుతుందని తెలిపే సంకేతాలు ఇవే..

ఫ్యాటీ లివర్ అనేది జీవనశైలి వ్యాధి. దీని లక్షణాలు తొలి దశలో కనిపించకపోవచ్చు. అలసట, చిరాకు, మూత్రం పసుపు రంగులోకి మారడం వంటివి లక్షణాలు. ఫ్రక్టోస్, రిఫైన్డ్ ఆయిల్స్, ఫ్రైడ్ ఫుడ్స్ వంటివి దీనికి కారణాలు. జీవనశైలి మార్పులు, ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా దీన్ని నివారించవచ్చు. ఫ్యాటీ లివర్ అనేది క్రమంగా లివర్‌లో కొవ్వు పేరుకుపోవడం వల్ల వచ్చే వ్యాధి. ఇది తొలి దశలో ఎటువంటి లక్షణాలను ప్రదర్శించకపోవచ్చు, దీనివల్ల చాలా మంది దీనిని అస్సలు గుర్తించలేరు. కానీ, కాలక్రమేణా ఈ వ్యాధి తీవ్రత పెరిగితే అలసట, బరువు తగ్గడం, చిరాకు, జీర్ణక్రియ సమస్యలు, మూత్రం పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. పరిస్థితి చేయి ద్హాటితే.. జాండిస్, సిరోసిస్ వంటి తీవ్రమైన సమస్యలు కూడా సంభవించవచ్చు. ఈ వ్యాధికి ప్రధాన కారణాలలో అనారోగ్యకరమైన ఆహారం ముఖ్యమైనది. అధిక ఫ్రక్టోస్ (ఫ్రూట్ జ్యూసులు, సోడాస్, బేకరీ ఉత్పత్తులు, మిఠాయిలు) వినియోగం లివర్‌లో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతుంది. రిఫైన్డ్ ఆయిల్స్, ఫ్రైడ్ ఫుడ్స్, అధిక కేలరీల ఆహారం కూడా ఫ్యాటీ లివర్‌కు దారితీస్తాయి. అలాగే, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం, మద్యపానం, మనస్థాపకాలు కూడా ఈ వ్యాధికి కారణం కావచ్చు. తాజా అధ్యయనాలు.. గాలి కాలుష్యం కూడా ఫ్యాటీ లివర్‌కు కారణం కావచ్చని సూచిస్తున్నాయి. ఫ్యాటీ లివర్‌ను నివారించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. సమతుల్య ఆహారం, రోజూ వ్యాయామం, నిద్ర సరిగ్గా పోవడం చాలా ముఖ్యం. ఫ్రక్టోస్ వినియోగాన్ని తగ్గించడం, రిఫైన్డ్ ఆయిల్స్‌ను తగ్గించి ఆలివ్ ఆయిల్, రైస్ బ్రాండ్ ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన నూనెలను ఉపయోగించడం మంచిది. ఫ్రైడ్ ఫుడ్స్‌ను తగ్గించడం, ఎక్కువగా తాజా పండ్లు, కూరగాయలు తినడం, సరిపోయే నీరు తాగడం, మద్యం సేవించకపోవడం చాలా అవసరం. కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఉంటే, మాస్క్ ధరించడం చాలా ముఖ్యం. ఫ్యాటీ లివర్ నిర్ధారణ అయినట్లయితే, డాక్టర్ సూచనలను పాటించడం, వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం.



## దసరా సెలవులలో ప్రైవేటు పాఠశాలల్లో

# తరగతులు నిర్వహిస్తే దాడులు తప్పవు

### అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల సమితి హెచ్చరిక




**చేర్యాల మేజర్ న్యూస్ ....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బతుకమ్మ దసరా పండగల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే పాఠశాలలపై దాడులు చేస్తామని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కే యాసిన్ హెచ్చరించారు ఈ సందర్భంగా చేర్యాలలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలను సందర్శిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సాంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీకైనా బతకమ్మ దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించిందని కానీ కొన్ని పాఠశాలలు ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను పాఠశాలకు రప్పించి తరగతులు నిర్వహించడం సరైన పద్ధతి కాదని వారు హెచ్చరించారు ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు తరగతులు నిర్వహిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలపై దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు వెంటనే విద్యాశాఖ అధికారులు వివిధ ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు హెచ్చరికలు జారీ చేయాలని వారు విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల సహాయ కార్యదర్శి పోతుగంటి ప్రశాంత్ చేర్యాల మండల ఉపాధ్యక్షులు గిరిక అభినవ్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులను మించి

# పరిశ్రమలకు నీటి సరఫరా

### మల్లేపలి మల్కాపూర్ చెరువు పరిసరాల్లో ప్లాంట్లు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి, మల్కాపూర్ గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు విస్తరిస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు ఎన్ని ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయనే ప్రశ్నకు సరిగ్గా సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొంది. మల్లేపల్లి శివారులో మద్యం పరిశ్రమలు మల్కాపూర్ లో కూల్ డ్రింక్ పరిశ్రమ. ఫంక్షన్ హాల్స్ ఉండడం వల్ల నీటికి అధిక డిమాండ్ ఉండగా, ఆ డిమాండ్‌ను తీర్చేందుకు మల్కాపూర్ చెరువు చుట్టుపక్కలనే ఎక్కువ వాటర్ ప్లాంట్లు ఏర్పడ్డాయి.

**ఒక పర్మిట్ మూడు నాలుగు వెండర్ల పేరిట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా**

నిబంధనల ప్రకారం ఒక్కో వాటర్ ప్లాంట్‌కు ఒకే పర్మిట్ ఉండాలి. కానీ నిర్వాహకులు మాత్రం మూడు, నాలుగు వెండర్ల పేర్లపై ట్యాంకర్లలో నీటిని పరిశ్రమలకు తరలిస్తున్నారు. పర్మిట్‌లో స్పష్టంగా రోజువారీగా ఎన్ని కిలోలీటర్ల నీరు తరలించాలనేది పేర్కొనబడినా, వాస్తవంగా దానిని మించిపోయే తరలింపులు జరుగుతున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యం**

కొండాపూర్ మండలంలో ఎన్ని వాటర్ ప్లాంట్లు నడుస్తున్నాయి? వాటిలో ఎన్ని చట్టబద్ధంగా అనుమతులు పొందాయి? ఎన్ని ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలకు నీరు తరలిస్తున్నాయి? అనేదానిపై అధికారుల దగ్గర స్పష్టమైన సమాధానం లేకపోవడం గమనార్హం. గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడంతో అనుమతులకు మించి నీటి తరలింపులు జరుగుతున్నాయి. పైగా, అనుమతుల వివరాలు అడిగితే "ఆన్‌లైన్‌లో చూడండి" అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**వ్యవసాయ బోర్లు వ్యాపార బోర్లా ?**

వాటర్ ప్లాంట్లకు నీరు సరఫరా చేస్తున్న బోర్లు అసలు వ్యవసాయ బోర్లా? లేక వ్యాపార బోర్లా? అన్న విషయంలోనూ స్పష్టత లేకపోవడం బోర్ల ద్వారా నీటిని ఎక్కువ తీయడం వల్ల భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

**ప్రజల విజ్ఞప్తి**

అక్రమంగా అనుమతులు లేకుండా నీటిని తరలించే ప్లాంట్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదాయం కోల్పోకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమగ్ర తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాలు ఆపాలని ప్రజల విజ్ఞప్తి



## ఆత్మహత్యకు ముందు లేఖ రాసి చెరువులో దూకిన యువకుడు

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు గట్టు పైన, లెటర్ రాసి చెప్పులు వదిలి చెరులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు, స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి చెరువులో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి ఎవరు అని పోలీసులు దర్యాప్తు చేయగా గట్టుపై ఉన్న లెటర్ ఇతర వస్తువులను చూసి అతని పూర్తి వివరాలు తెలిపారు ఆఫీజ్ పెట్ ఆదిత్య నగర్ కాలనీకి చెందిన బషరతు వుల్ల ఖాన్ 28 గా గుర్తించిన పోలీసులు,పోలీసుల వివరాల ప్రకారం పెద్ద చెరువులో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి తన భార్య కలకత్తాకు చెందిన మహిళాపై అనుమానంతో పలుసార్లు గొడవపడి మాదాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు భార్య భర్తల మధ్య కొన్ని రోజులుగా గొడవలతో భార్యను తరచూ వేధించేవాడు, ఈ కేసులో జైలు శిక్ష అనుభవించి ఇటీవల విడుదలపై వచ్చిన బషరత్ ఉల్లా ఖాన్ ఆదివారం పెద్ద చెరువుల దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహం కోసం చెరువులో గాలిస్తున్న హైడ్రా, ఫైర్ సేఫ్టీ , మున్సిపల్ అధికారులు గాలింపు చర్యలు పాల్గొన్నారు.అమీన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## సంగారెడ్డిలో అంగరంగ వైభవంగా భవాని మాత ఆగమన్ వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి బ్రాహ్మణవాడలో శ్రీ దుర్గాభవాని యూత్ అసోసియేషన్ సభ్యులు జిల్లాల రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో భవాని మాత ఆగమన్ అంగరంగ వైభవంగా నిర్వహించారు... సంగారెడ్డి పట్టణం స్థానిక ఐ. బి నుడి పాత బస్టాండ్ బ్రాహ్మణ వాడ వరకు అమ్మవారి విగ్రహానికి ఘన స్వాగతం పలికారు .. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లికార్జున మత్య అప్పాజి పాల్గొన్నారు.. భవాని మందిరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలో వారణాసి కాశి వారిచే గంగా శ్రీ దేవి హారతి అత్యంత వైభవంగా నిర్వహించారు.. ఈకార్యక్రమంలో జి, ఆర్, జి ఆర్ టీమ్, సభ్యులు మరియు భక్తులు బ్రాహ్మణవాడ కాలనీ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

